# పైరవీ

భమిడి వెంకటేశ్వర్లు

**తను మాట్లాడిన తీరునిబట్టి, ఆపని ఇప్పట్లో జరిగేట్లా కనిపించలేదు అతనికి. ఏవిధంగా చేయించుకోవాలాని ఆలోచిస్తున్నాడు రామనాధం. నిజం ఎప్పుడూ నిష్ఠూరంగానే వుంటుంది. పని చేయించుకునే విధం అదికాదని కూడా రామనాధంకు తెలుసు.**

గోవిందరావుతో రామనాధంకు పెద్దగా విరోధంలేదు. అయితే విరోధం, విభేదం, కోపం, కసి మొదలైన బలహీనతలకు కారణాలు - ఈరోజుల్లో కులం, మతం, ఆస్తి, అంతస్తు, పలుకుబడి, వ్యక్తిత్వం మొదలైనవాటిని చెప్పుకుంటున్నారు. మనిషికీ, మనిషికీ మధ్య అంతరాలు పెరిగిపోతున్న వ్యవస్థయిది. పనిచేయించుకోవాలంటే పొగడ్తలు, స్తోత్ర పురాణం వుండాలి. పరోక్షంగా వెన్నుపోటు పొడిచినా ఫరవాలేదు- పని అయిపోతుంది కాబట్టి.

ఇంతకీ రామనాధం గోవిందరావుని ఏమన్నాడని "ఈపని ఎన్ని రోజులకు అవుతుంది?" అని అడిగాడు.

అదే గాలివానయి కూర్చుంది. "నన్నింతవరకూ అలా అడిగినవాళ్ళు లేరు. సెక్షనాఫీసరు, ఆఫీసరు, వాడి బాబుకి కూడా నేను జవాబు చెప్పను" అన్నాడు గోవిందరావు కోపంగా.

"అలా అడగటంలో తప్పేమిటి?"

"తప్పులేదా....మీరు కొలీగు కాబట్టి అంతవరకే చెప్పాను. ఎవరితో ఎలా మాట్లాడాలో మీకు తెలియకపోయినా నాకు బాగా తెలుసు. మీరిక వెళ్ళచ్చు." గోవిందరావు అన్నాడు.

"నీకు పని ఎక్కువగా వుంటే చెప్పు, మరొకరిని రిక్వెస్టుచేసి చేయిస్తాను, ఆ ఫైలు తీసియ్యి" సౌమ్యంగా అన్నాడు రామనాధం.

"నాపని మరొకరు చేయటం ఏమిటి. రేపేదైనా వస్తే నన్నంటారుగాని- చేసినవాడిననరు....చూడండి, కేసులు క్రమంప్రకారం చేయబడతాయి. పైరవీలు చేయక్కర్లేదు ఎవరూ "

" గోవిందరావ్....పైరవీ ఎందుకు చేయవలసివచ్చిందో నీకీపాటికి తెలిసుండాలి. ఇప్పటికే ఆ ఫైలు నీ దగ్గర యోగనిద్రలో రెండు నెలలుంది. మన జీతం ఒక రోజు ఆలస్యమైతే యింట్లో కుండలు డింకీ కొడతాయి. ఎప్పటిపని అప్పుడు చేసిపడేస్తే పైరవీని వరకూ రాదు. మనకు బయటి ప్రపంచంలో సవాలక్ష పనులు. ఆఫీసుకు రావడానికే టైము వుండదు. తీరా వచ్చాక పనికి బదులు మనకు ఫ్రెండ్సు, క్యాంటీను, చెట్లు గుర్తు కొస్తాయి. ఉద్యోగానికి, క్రమశిక్షణకు విలువనిస్తే మనం ఎంతో పనిని అతి తేలిగ్గా తీసేయచ్చు. నీకు అనుభవం లేదు, కొంచెం ఆలోచించు. నాపని చేసిపెట్టు. ఎంతో అవసరం వుంటేగాని నేను పైరవీ చేయను." సలహా చెప్తూ అర్థించాడు రామనాధం.

"మీకు పాతికేళ్ళ అనుభవం వుండచ్చు మీలా పైరవీ చేసేవాళ్ళు రోజుకి సవాలక్షమంది వస్తుంటారు. ఇదే చేస్తుంటే మిగిలిన నిర్భాగ్యుల మాటేమిటి....?" గోవిందరావు నిశ్చయంగా ప్రశ్నించాడు.

"ఇక్కడ పనిచేస్తున్నాం కాబట్టి, మనవాడు ఈమాత్రం చేసి పెట్టకపోతాడాని కొండంత ఆశతో స్నేహితులు, బంధువులు ఉత్తరాలు రాస్తారు. ఈ చిన్న పనికూడా చేయించలేకపోతే ఎందుకిక్కడ పనిచేయటం. . నువ్వెప్పుడూ పైరవీ చేయలేదా.... అసలు నువ్వు పైరవీల నిమిత్తమేకదా ఆఫీసు కొచ్చేది..." అన్నాడు రామనాధం.

"మీరు పోట్లాటకొచ్చారా?"

"ఎందుకు పోట్లాట...అంత అవసరం ఏమిటి....పోట్లాడితే పనులు జరుగుతాయా.... నేను నీకు శత్రువు కావచ్చు. కాని నువ్వు నాకు ఎప్పుడూ మిత్రుడివే... తెలిసిన వాడివి కూడా. నువ్వు అనవసరంగా ఈ కేసు విషయంలో చాలా ఆలస్యం చేసావు. కావాలని వివరాలున్న కాగితాలని చింపేసి-మరోసారి తెప్పించావు. ఆ వివరాలు కూడా నీకు నెలక్రితం తెచ్చియిచ్చాను. ఆ కాగితం ఫైలుకు జతచేసి రెండు వాక్యాలు రాస్తేచాలు అందుకు నెలకూడా చాలటంలేదంటే నువ్వేం పని చేస్తున్నావో నాకు బాగా తెలుస్తున్నది." అన్నాడు రామనాధం.

"చూడండి సారూ....వెండి తెరమీద రెండుగంటల సేపు చూసే సినిమా వెనుక నెలల శ్రమ, కష్టం వుంటుంది. థియేటరులో టిక్కెట్టు తీసుకునేందుకు ఎంతో సేపు క్యూలో నిలబడాలి....ఇదీ అంతే" చెప్పాడు గోవిందరావు.

"ఈ వితండవాదం ఎందుకు....ఎప్పటికి చేస్తావో చెప్పు" అన్నాడు రామనాధం.

"ఫైలు వెతకాలి...టైముండటంలేదు నాకు."

"అయితే ఫైలుకు కాళ్ళొచ్చేయన్నమాట. నువ్వు పదిహేను రోజుల్లో ఆ ఫైలు వెదికి, పని చేసిపెట్టకపోతే, ఎలా చేయించుకోవాలో నాకు తెలుసు." రామనాధం నిశ్చయంగా చెప్పాడు.

"ఏం బెదిరిస్తున్నారా....అసలు నేను మీ ఫైలు వెతకను....చేయను....ఎవరికి రిపోర్టు చేస్తారో చేసుకోండి మీరే ధీమాతో వున్నారో, అంత రెట్టింపు ధీమా నాకూ వుంది....అదీ చూద్దాం" అంటూ సవాలు చేశాడు గోవిందరావు మరింతకోపంగా.


"సరే అయితే..నీ సరదా నేనెందుకు కాదనాలి" అని వచ్చేసాడు రామనాధం.

రామనాధం ఆలోచనలని భంగపరుస్తూ వచ్చాడు వేణు గోపాల్ "ఈ కాగితం చూడండి....ఈయన మా బంధువు. చాలా కష్టాల్లో వున్నాడు. మీరు త్వరగా డబ్బు చెల్లించే ఏర్పాటు చేస్తే సంతోషం" అంటూ.

"నెల రోజులు పడుతుంది" కాగితం చూసి అన్నాడు రామనాధం తిరగేస్తూ.

"భలేవారు సార్, నేను యిదే ఆఫీసులో పనిచేస్తున్నాను. కొంచెం త్వరగా చేసిపెట్టాలి." అర్థించాడతను.

రామనాధం తిరిగి ఆలోచనలో పడ్డాడు.



నిజానికి వేణు గోపాల్ చెప్పిన పని వారం రోజుల్లో చేయచ్చు. గోవిందరావు తనపైర వీని నిరాకరించటంతో ఎవరికీ ఏపనీ చేయ కూడదని నిర్ణయించుకున్నాడతను. రాను నాధం ఏ పనినీ యితరులు వచ్చేవరకు నిలు పడు. అయితే రెండు నెలల్నుంచీ అతను తన పద్ధతిలో స్వల్పంగా మార్పు కనపరచ సాగాడు. అతనిపట్ల అన్ని రంగాల ఉద్యో గుల్లో మంచి అభిప్రాయంవుంది. రేపటి పని నేడు, నేటి పని వెంటనే చేయటం రామనాధం ప్రిన్సిపుల్. అదే అతనికి గొప్ప క్రెడిట్.

"సరే చేస్తాను కాని నాకు మీరోపని చేసి పెట్టాలి మీ ఫ్రెండు గోవిందరావు సీటులో వుంది" అన్నాడు రామనాధం వివరాలు చెప్తూ.

వేణు గోపాల్ నవ్వేసాడు. "భలే వారే మీరు. ఈ విభాగంలోవుంటూ.... గోవిందరావుతో నేను చెప్పి చేయిం చాలా....అయినా అదెంత భాగ్యం .అ లాగే చేయిస్తాను" అంటూ.

"ఇక మీ కేసు నాలుగు రోజుల్లో అయి పోతుంది. మీరు నిశ్చింతగా వుండచ్చు." రామనాధం చెప్పాడు.

వేణు గోపాల్ వెళ్లిపోయాడు.

వెంకట్రావు వచ్చాడు. "నమస్తే రామనాధంగారూ....మా మావగారి కేసు నిమిత్తం వచ్చాను ఆయన కూతురి వివాహం తలపెట్టాడు...కొంచెం త్వరగా చేసి పెట్టాలి" అంటూ.

"మీలాటి పెద్దలు నా దగ్గరికొస్తే ఎలా కాదంటాను. అలాగే, గోవిందరావు ద్వారా నాకోసాయం చేసి పెట్టండి ఇదిగో వివరాలున్న కాగితం...." అంటూ కాగితం అందించాడు రామనాధం.

"నిజమేగామరి. ఒకరి కొకరు సాయ పడకపోతే ఎందుకు చెప్పండి. ఈ ఆఫీ సులో మనం పొందగలిగేది యిది ఒక్క టేకదా..." అని వెళ్ళిపోయాడు వెంక ట్రావు.

ఆ తరువాత వచ్చింది మాధవరావు.

అతని చేతిలో ఓ కాగితంవుంది. దాన్ని రామనాధంకు చూపిస్తూ అన్నాడు "ఏమిటి తీరుబడిగా కూర్చున్నారు. పనేం లేదా...." అని.

"పని ఎందుకు లేదు. కోటా పూర్తి

అయింది. రిలీఫు కావాలిగా" అన్నాడు అతను.

"వాట్....మీరు కోటా ప్రకారం చేయటం ఎప్పట్నుంచి. మీ డిక్షనరీలో ఆ మాట కర్థం లేదుగా...." అని ఆశ్చర్యపోయాడు మాధవరావు.

"ఇన్నేళ్ళ అనుభవం తర్వాత ఆ పద్ధతి మంచిది కాదని తెలిసింది. ఎక్కువ పని చేసినందువల్ల లాభం లేనప్పుడు ఎందుకు చేయాలి....చేసినా, చేయకపోయినా అదే జీతం....ప్రభుత్వ ఉద్యోగంలో గుర్రం, గాడిదా ఒక్కటే....కాబట్టే నా నిర్ణయాన్నిలా మార్చుకోవలసివచ్చింది" నిశ్చయంగా చెప్పాడు రామనాథం.

"మీరు వింతగా మాట్లాడుతున్నారు. మీ వ్యక్తిగత విషయాల్లో నేనెందుకు జోక్యం చేసుకోవాలి....అదిసరే...ఈయన మా మావగారి తోడల్లుడు. ఈ మధ్యనే రిటైరయ్యాడు. ఆయనకు రావలసిన సొమ్ము తాలూకు కాగితాలు మీ దగ్గర కొచ్చాయిట....ఇల్లు కట్టుకుంటున్నాడుట. కాస్త త్వరగా చేసి పెడుదురూ....." అని చెప్పాడు మాధవరావు.

"కేసు చేసేందుకు నెలపడ్తుంది. రికార్డు సెక్షన్నుంచి పాతఫైలు తెప్పించాలి. అందుకు ఇండెంటు పంపాలి. అది తీసుకెళ్ళేందుకు అటెండరు సెలవులో వున్నాడు. ఆ మానవుడు ఎప్పుడొస్తాడో... పది రోజుల తరువాత కనిపించండి" అన్నాడు రామనాథం.

"మీరు తలచుకుంటే అది పెద్ద సమస్యకాదు."

"అందువల్ల నా కొరిగే లాభం ఏమిటి?"

"నావల్ల మీకేసాయం కావాలన్నా చేసి పెడతాను."


ఆ మాట కోసమే ఎదురు చూస్తున్న రామనాథం వెంటనే అడిగాడు. "మీ దోస్తు గోవిందరావు దగ్గర ఈ ఫైలు రెండు నెలల్నుంచి యోగ నిద్రలో వుంది. కాస్త మేలుకొలుపు పాడించి పెట్టండి" అని కాగితం యిచ్చాడు రామనాథం.

"ఓస్... ఇదేనా... తప్పకుండా చేయించి పెడతాను."

"మాధవరావుగారు... మంచిమాట చెప్పారు. మనం చేస్తే పని వుంటుంది అయిదు నిముషాల్లో జరిగే పని కూడా అయిదేళ్ళయినా జరగకపోవడం మన ఉద్యోగుల చేతుల్లోనే వుంది. అయితే రోజు రోజుకీ- మనలో పెరిగే నిర్లక్ష్యం, శ్రద్ధ, సోమరితనం ఏ పనినీ చేయనివ్వటం లేదు" చెప్పాడు రామనాథం గీతాసారాన్ని బోధిస్తున్నట్లుగా.

"వ్యవస్థ పాడైపోతోందండీ... ఉద్యోగుల్లో నైతిక విలువలు దిగజారుతున్నాయి. అదివదిలేయండి... ఈ చిన్న ఉపకారం చేయండి..." అన్నాడు మాధవరావు.

"మీరు గోవిందరావుతో చేయించండి... నేను మీ పని చేసేస్తాను"




మాధవరావు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత రామనాథం దగ్గరకు సత్యనారాయణ, శ్రీనివాసరావు, శివరాం మొదలైన వాళ్ళు పైరవీల నిమిత్తం వచ్చారు. వారితో కూడా గోవిందరావు ప్రస్తావన తెచ్చి, 'అది చేయిస్తే యిది చేస్తాను' అన్నాడు రామనాథం.

అందరూ గోవిందరావుని కలిసి చెప్పారు. అతను రివ్వున రామనాథం దగ్గరకు పరుగెట్టుకుని వెళ్ళాడు "ఏమిటి మీ ఉద్దేశం వాళ్ళందరినీ నా దగ్గరకు ఎందుకు పంపినట్టు. మీ ఫైలు దొరికినప్పుడు వరుసక్రమంలో చేస్తాను. ఈలోగా ఎందరితో పైరవీ చేయించినా ఫలితం వుండదు" అతని గొంతు తీవ్రంగా వుంది

"మిస్టర్ గోవిందరావ్. నువ్వు చిన్న పెద్ద తేడా లేకుండా మాట్లాడుతున్నావు నిరుద్యోగి ఎన్నో ఉద్యోగ ప్రయత్నాలు చేస్తాడు ఒక్కటైనా ఫలించదాని. అలాగే, ఆడపిల్లని కన్నతండ్రి తన కూతురికి ఎన్నో సంబంధాలు చూస్తాడు- మానవత్వం వుండే వరుడికోసం అలాగే నేనూ ప్రయత్నించాను నీ దగ్గరి కొచ్చిన వాళ్ళంతా నీ ఫ్రెండ్సే కనీసం వారి మాటవినైనా చేస్తావని ఆశ. నువ్వు చేస్తావని నాకు నమ్మకం అసలు లేదు నీ గురించి నలుగురికీ తెలుపడమే నా ఉద్దేశం నీ కోసం వేపచెట్టు ఎదురు చూస్తోంది. నువ్వింక వెళ్ళచ్చు.." మరింత నిర్లక్ష్యంగా చెప్పాడు రామనాథం

"మీరుకాదు కదా మిమ్మల్ని పుట్టించిన ఆ బ్రహ్మతరం కూడా కాదు నాచేత పైరవీ చేయించడం" అని సవాల్ చేసాడు గోవిందరావు.

"రామనాథం నవ్వేసాడు" నన్ను పుట్టించింది బ్రహ్మకాదు బహుశా నీ విషయంలో బ్రహ్మయి వుంటాడు. మీ అమ్మనడిగి తెలుసుకో" అంటూ

గోవిందరావు నిస్సహాయంగా వెళ్ళిపోయాడు.

పెద్దాఫీసరు నాగభూషణం నుంచి రామనాథంకు కబురొచ్చింది "ఏమిటిసార్ పిలిపించారు" అంటూ వెళ్ళాడు

"ఏంలేదు. మీ సీటులో నాదో పైరవీ వుంది. మా అత్తగారి చెల్లెలు కేసు మీ దగ్గర కొచ్చింది. ఆవిడ రేపు ఉదయం

కలకత్తా వెళ్ళిపోతోంది. కాబట్టి నాలుగంటలకల్లా కేసుచేసి నాకా విషయం చెప్పాలి" కాగితం యిస్తూ చెప్పాడు నాగభూషణం.

"మీ అధీనంలోని సెక్షన్లో నాకూ ఓ పైరవీ వుంది. గోవిందరావు ద్వారా చెయించిపెట్టండి" అన్నాడు రామనాథం.

"అతను మీకు తెలుసుగా"

"బాగానే వుంది. అయనే వుంటే మంగలితో పనేమిటి... గోవిందరావు కేసు ఫైలు పోగొట్టాడుట... పైగా ఏవో కథలు చెప్తున్నాడు. ఇక్కడికి రెండు నెలల క్రితం కేసొచ్చింది. ఇంకా నిద్రావస్థలోనే వుంది. మీరు అతనికి చెప్పండి" అన్నాడు రామనాథం అర్థింపుధోరణిలో.

నాగభూషణం బజ్జరు నొక్కాడు.

అయితే అటెండరు మహాశయుడుం టేగా అక్కడ.

"అటెండరు నుంచి ఆఫీసరు వరకూ ఒకటే పాట పాడుతున్నారు. అలా చూడండి, ఆ వేపచెట్టు వైపు... మీ అటెండరుతోపాటు గోవిందరావు కూడా అక్కడ చేరిన ఉద్యోగులతో ఎంత హాయిగా కబుర్లు చెప్తున్నారో... గవర్నమెంటు ఆఫీసులు కాబట్టి ఏం చేసినా చెల్లుతుంది. ప్రైవేటు ఉద్యోగాల్లో ఇలా చేస్తే మూడోరోజుకు తీసేస్తారు. అసలు అయిదేళ్లకోసారి ఉద్యోగులకు నిర్బంధ శిక్షణ పెట్టి- వారి పనితీరుని గమనించి వడపోతలు చేయాలి. ప్రభుత్వం ఉద్యోగం యిచ్చినందుకు రోజుకు కనీసం మూడు గంటలైనా పని చేయాలి... మీరిలా నిమ్మకు నీరెత్తినట్లు వుండటం వల్లే ఆఫీసులో గోవిందరావులు ఎక్కువైపోతున్నారు. మీరైనా కొంచెం చర్యతీసుకోవాలి..." రామనాథం వివరంగా చెప్పాడు.

నాగభూషణం ఆశ్చర్యపోయాడు. వెంటనే ఏదో గుర్తుకురాగానే "మీరు సిన్సియరుగా పని చేస్తున్నారా" అని అడిగాడు.

"ప్రతిమనిషికీ మనస్సాక్షి ఒకటుంటుంది. ఆ మనస్సుకు తెలుసు ఏం చేస్తున్నదీ. ఒకరిని నమ్మించవలసిన పని లేదు. గోవిందరావు ఏం చేస్తున్నాడో మీకు తెలియనిది కాదు. అతనేదో తప్పి తలకెత్తుతున్నాడని మీ భావమేమో... అతని పేపర్లు, ఫైళ్ళమీద గుడ్డిగా సంతకాలు చేసే వాళ్ళు ఎప్పుడో ఓరోజు ఇరుకున పడతారు" రామనాథం చెప్పాడు.

"గోవిందరావు మీద మీకెందుకింత కక్ష" ప్రశ్నించాడు ఆఫీసరు నాగభూషణం.

"కక్ష... కసి... కోపం...నాకెందుకు. నా పైరవీ చేసి పెట్టలేదని నాకేం కోపంలేదు. నేను చేయించుకోలేకపోయినా, సంబంధిత వ్యక్తికి తెలుసు. అయితే ముందే అంతదూరం ఎందుకు వెళ్ళడం అని ఆలోచన మాత్రమే..."

"మరి నా పైరవీమాట ఏమిటి"

"సారీసర్... రెండు నెలల క్రితం వచ్చిన నా పైరవీ విషయం వదిలిపెట్టి, నాలుగురోజుల క్రితం వచ్చినదాన్ని చేయమంటున్నారు. ఇదెక్కడి న్యాయం..." రామనాథం ఎదురుచెప్పాడు.

"నేను ఆఫీసరుని. మీరు మొండిగా వ్యవహరిస్తున్నారు. సాయంత్రానికల్ల నా పైరవీ పూర్తి చేయకపోతే..." ఆ పైన పూర్తి చేయలేక ఆగిపోయాడు నాగభూషణం.

"సారీసర్. పిల్లలను గురించి కన్నవాళ్ళు పట్టించుకోకపోతే- వాళ్ళు ఎలా ప్రవర్తిస్తారో ఎవరికీ తెలియదు. అలాగే, అధికార్లు తమ కింది ఉద్యోగుల పనిపాటలను గమనించకపోతే- ఆఫీసులు జనారణ్యాలయిపోతాయి- సిబ్బంది గోవిందరావులుగా మారిపోతారు. చేతనైతే ఇంతటితో ఆ మనిషిని మార్చే ప్రయత్నం చేయండి" అంటూ బయటకు వెళ్ళిపోయాడు రామనాథం.

నాగభూషణం ముఖం పాలిపోయింది

వెంటనే సీనియర్ పెర్సనల్ ఆఫీసర్, కేశవరావు దగ్గరకు పరుగెట్టాడు అయన.

పావుగంట తరువాత-

కేశవరావు ఎదుట గోవిందరావు...

"ఏమిటిలా వచ్చారు" ప్రశ్నించాడు కేశవరావు.

"ఏం లేదుసార్. నా సెలవు మంజూరు కాలేదు. ఫలితంగా మూడొందల రూపాయలు నా జీతం నుంచి మినహాయించబడింది. తమరి దగ్గర సంబంధిత ఫైలు మూడునెలల్నుంచి వుంది. అప్పలు చేస్తున్నానుసార్... చాలా కష్టాల్లో వున్నాను... ఆ సెలవు మంజూరు చేస్తే... గోవిందరావు నసుగుతున్నాడు.

"సెలవు మంజూరు కాని కారణం మీకు తెలుసనుకుంటాను" కేశవరావు అడిగాడు.

"తెలుసు సార్"

"మరియింత వరకూ పెండింగు పని ఎందుకు చేయలేదు"

"ఫైళ్ళు దొరకటంలేదు."

"అంటే ఫైళ్ళు పోయాయా.. ఎలా పోయాయి."

గోవిందరావు జవాబు చెప్పలేదు.

"మొదట్నుంచీ మీరు ఏవో కథలు చెప్తున్నారు. మూడు రోజుల్లో మీ సీటులో పని పూర్తి చేయకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోవలసి వస్తుంది. మీ సెలవు అప్పుడే శాంక్షను చేస్తాను. బైదిబై, ఈ కేసు నాలుగ్గంటలకల్లా చేసి రిజల్టు

## అపరాజితకు మంచిరోజులు



దాదాపు ఐదు సంవత్సరాల పాటు వెండితెర మీద కనుమరుగైపోయిన అపరాజిత కృష్ణ త్వరలో మళ్లీ కనిపించబోతున్నది. 'కల్' అనే చిత్రంలో అమోల్ పలేకర్ సరసన నటిస్తున్నదట.

ప్రస్తుతం టి.వి.సీరియల్ 'నమస్కార్'లో నటిస్తున్న అపరాజిత అంతకు ముందు 'నఖాబ్', 'యాత్ర', 'భారత్ ఏక్ ఖోజ్' సీరియల్స్‌లో అత్యద్భుతంగా నటించింది.

ప్రతిభ వుండి రాణించలేకపోయిన ఈ నటి తన ప్రతిభను వెండితెరమీద నిరూపించుకునే అవకాశాన్ని యిప్పుడు సద్వినియోగం చేసుకోగలదని ఆశించాలి!

చెప్పాలి" అంటూ కాగితం అందించాడు కేశవరావు.

కాగితం చూసి ఆశ్చర్యపోయాడు. అది రామనాథం పైరవీ... అతని దస్తూరీ. అంటే తను యిక్కడ కొచ్చి రిపోర్టు చేసే డన్నమాట- ఇప్పుడేంచేయాలి.... నాగభూషణం తనని ఆదుకోలేకపోతాడా... ప్రశ్నలు వేధిస్తున్నాయతన్ని.

"నాలుగ్గంటలకు యీ పని పూర్తి చేసి, ఆ విషయం రామనాథంకు చెప్పిరండి బైదిబై, మీ ఆఫీసరు నాగభూషణంగారి పైరవీ రెండు రోజుల క్రితమే అయిందన్న విషయం ఆయనకు చెప్పండి. మీరిక వెళ్ళచ్చు" అంటూ లేచాడు కేశవరావు.

గోవిందరావు వెళ్ళిపోయాడు.

నాలుగున్నర గంటలకు, రామనాథం ఎదురుగా గోవిందరావు నిలబడ్డాడు "ఇదిగో. మీ పైరవీ కేసుకు సంబంధించిన కాగితం" అంటూ.

రామనాథం ఓసారి తలెత్తిచూసాడు. "నాకెందుకు చెప్పడం... చేసారుకాబట్టి పోస్టు చేసేయండి" అన్నాడు.

"కేశవరావుగారు మీకు చెప్పమన్నారు."

"లేకపోతే చేయరన్నమాట... చూడు గోవిందరావు... మనం ఎదుటివారి కోసం పని చేయటం లేదు. నాగభూషణం, కేశవరావు మరో ఎల్లయ్యగాని మనల్ని వేలెత్తి చూపించకూడదు పని విషయంలో. మన పని సక్రమంగా చేస్తే పైరవీల బెడద వుండదు. జీవితంలో పైరవీ ఓ భాగం కాకూడదు. సిఫార్సులు, ఒత్తిడులు, మొహమాటాలు పక్కనపెట్టి బాధ్యతగా పని చేయాలి."

"సార్... మీరు నాకు పనిక్ సాయం చేయాలి..." అర్థించాడు గోవిందరావు.

"తప్పకుండా"

గోవిందరావు ఏదో చెప్పబోయాడు.

రామనాథంకు అది తెలుసు. అందుకే అన్నాడు. "నీ భయం నాకు తెలుసు. కేశవరావుతో చెప్పి నీ సెలవు మంజూరు చేయించి, సెలవు జీతం యిప్పిస్తాను రేపే... సరేనా" అని.

గోవిందరావు రామనాథం వైపే చూస్తున్నాడు- ఏ మూలో ఎక్కడో సన్నగా గిల్టీ... తను కావాలని అతని పైరవీ విషయంలో ఆలస్యం చేసినా, అది మరిచిపోయి- తనకు సాయంచేసే బుద్ధి యింకా రామనాథంలో వుంది. ఆ వ్యక్తికి ఏవిధంగా క్షమాపణలు చెప్పుకున్నా అది తక్కువే కావచ్చునేమో... అని. ●


## టి. వి. లో 'బైబిల్'

టి. వి. లో యిప్పుడు ప్రసారం అవుతున్న రెండు భారీ సీరియల్స్ పూర్తికాగానే 'బైబిల్' సీరియల్ ప్రసారమవుతుందట.

4 కోట్ల రూపాయల వ్యయంతో కేరళకు చెందిన నవోదయ నిర్మాతలు ఈ సీరియల్ నిర్మిస్తున్నారు. ఒక్కొక్క భాగం 45 నిముషాలసేపు ప్రసారం అవుతుందట.

ఈ సీరియల్‌లోని కొన్ని భాగాలను జెరూసలెంలోను, ఈజిప్టులోను చిత్రీకరిస్తున్నారు.

మినార్ ఫ్యాన్లు-
ఎవరైతే మచ్చలేని
పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా,
నమ్మి కోరుకుంటారో- వారి కోసమే..!





MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్
134, 1వ అంతస్థు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003 ఫోన్: 844992, 841341